Assembles Of The Living Elohim(1.Tim 3:15), India Presents..................

Satyamunakai Poratam REGD. NO. 67970/97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01
Valid upto 12/2009 Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-

To:

జీవముగల ఎలోహీం సమాజము



Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
Website : www.aotle-india.org
E-mail : info@aotle-india.org
Phone : 08862-227613
Cell : 99088 31613

VOLUME: 12 | Ethanim-Bul 5768 (Sept - Oct 2007) | Pages : 4 | Issue : 117, 118

గమనిక : ఈ పత్రిక కేవలం సత్యాన్వేషకుల కొరకు మాత్రమే గాని, క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# బోధంటే ఏమిటి? బోధించాక ఏమిటి?

**బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

1. ఇది నీవు చేయవచ్చు. కాని అది నీవు చేయకూడదు అన్ని చెప్పుట (ఒప్పును – తప్పును తెలియపర్చుట) ............ ఆది 2:16,17
2. పరలోకపు తండ్రి నియమించిన న్యాయవిధులు ప్రజలకు తెలియపర్చుటం .......................................... నిర్గ 22:1
3. సృష్టికర్త యెడల భయభక్తులుగా ఉండదగిన మర్యాద నేర్పడం. 2.రాజులు 17:28
4. దుష్ క్రియలు చేయక దుర్మార్గం విడిచిపెట్టేటట్లు త్రిప్పడం. దానియేలు 12:3
5. శ్రేష్ఠమైన చక్కని మార్గాన్ని తెలియపర్చడం. .. 1.సమూ. 12:23
6. తిరుగుబాటును, పాపములను తెలియపర్చుట . యెషయా 58:1
7. దోషమును, పాపమును కనుపరుచుచూ తీర్పు తీర్చు శక్తితో మాట్లాడుట.............................................. మీకా 3:8
8. సమయోచితమైన చక్కని ఆలోచన చెప్పడం... 1.రాజులు 1:12
9. తప్పుని ఎత్తిచూపించి దానిని వదిలి బయటకు రమ్మని పిలుచుట . యోహాను 15:22
10. హృదయ రహస్యములను బయలుపరిచే విమర్శ. ............. 1.కొరింథీ 14:24
11. అక్రమముగా నడుచుకొను వారికి బుద్ధి చెప్పడం. ... 1.థెస్స 5:14
12. ధైర్యము చెడిన వారిని ధైర్య పరచుట .............. 1.థెస్స 5:14
13. బలహీనులకు చేయూత నిచ్చుట ................... 1.థెస్స 5:14
14. రహస్య పాపములను వెలుగులోనికి తీసుకు వచ్చుట. 2సమూ. 12:12
15. వేషదారులకు బుద్ధి చెప్పడం......................... మత్తయి 3:7
16. న్యాయం కానిది తెలియపర్చటం ............... మత్తయి 14:3,4
17. కొదువైన వాటిని చూపించుట..................... మార్కు 10:21
18. లోపములను సరిదిద్దుట ................................ తీతు 1:5
19. హేయక్రియలు తెలియపరిచి, తీర్పు తీర్చుట. ........ యెహెజ్కేలు 22:2
20. వాక్యం చెప్పి గుడ్డివాని కన్నులు తెరుచుట ... అ॥కార్య॥ 26:18
21. సత్యమార్గమునకు మళ్ళించుట .............. యాకోబు 5:19,20
22. మరణము నుండి ఒక ఆత్మను రక్షించుట... యాకోబు 5:19,20
23. పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్ళించుట. యాకోబు 5:19,20
24. హెచ్చరించి పాపము చేయకుండా చూచుట ...... హెబ్రీ 10:26
25. విశ్వాసములో ఉన్న లోపమును తీర్చుట........... 1.థెస్స 3:10
26. గ్రుడ్డివారికి దారి చూచుట ....................... రోమా 2:19,20
27. తప్పు మార్గంలో పయనించే వానికి దారిచూపుట. అ॥కా॥ 8:31
28. పూత ప్రసంగీకులను పూయవద్దని చెప్పుట... యెహెజ్కేలు 12:10
29. వదరబోతుల నోర్లు మూయించుట............... తీతు 1:10,11
30. ఎదురాడు వారిని ఖండించుట ......................... తీతు 1:9
31. మనుష్యుల కట్టడలను గద్దించుట ................ తీతు 1:13,14
32. హితబోధకు అనుకూలమైన సంగతులు బోధించుట... తీతు 2:1
33. మనస్సాక్షిచేత గద్దించబడే మాటలు వ్రాయుట....... యోహాను 8:6-9
34. శత్రు రహస్యములను బయలుపరిచి, శత్రువును నిర్వీర్యపరచుట 2.రాజులు 6:8-13.
35. విరోధులు ఎదురాడుటకును, కాదనుటకును వీలుకాని వాక్కును జ్ఞానమును కనుపరచుట......................... లూకా 21:15
36. ధైర్యముగా పరమత్రండి చెప్పినది చెప్పడం.... అ॥కార॥ 23:11
37. ఎదిరించడానికి వీలుకాని వాక్కు చెప్పుట.......... అ॥కా॥ 6:10
38. ముఖాముఖిగా ఎదిరించడం .................... గలతీ 2:11,12
39. పరమతండ్రి యొద్దనుండి వచ్చిన దర్శనమును వివరించుట... . అ॥కార్య॥ 21:10,11
40. మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుమని హెచ్చరించుట... అ॥కా॥ 2:40
41. ఖండించుట, తప్పు దిద్దుట, నీతియందు శిక్షచేయుట.. 2.తిమోతి 3:17
42. విమర్శించుట ................................ 1.కొరింథీ 14:24, యెషయా 3:13:14, ప్రసంగి 12:14, ప్రకటన 19:11, యిర్మీయా 6:15, 1.కొరింథీ 4:4, ద్వితీ 21:15, యెహెజ్కేలు 44:24, 1.కొరింథీ 6:1-5.

(**విమర్శించి బోధించేది ఎవరు?** అనే పత్రిక కొరకై వ్రాయండి).

43. శత్రువును మించిన జ్ఞానము అగపరచుట .... కీర్తనలు 119:98
44. బోధకులందరికంటే విశేష జ్ఞానము ఋజువుపర్చుట .... కీర్తనలు 119:99
45. వృద్ధులను మించిన జ్ఞానము చూపించుట .. కీర్తనలు 119:100

మొ॥నవి బోధలోని ముఖ్యాంశములు.

బోధించువారు మెస్సీయవలె అధికారంతో బోధించాలి. మత్తయి 7:28,29. మెస్సీయవలె సత్యవంతులై యుండాలి. ఎలోహీం మార్గమును సత్యముగా బోధించాలి. ఎవనిని లక్ష్యపెట్టకూడదు. మోమోటము ముఖస్తుతి చేయకూడదు. మత్తయి 22:16, పరమతండ్రికి తప్ప మనుష్యుల బెదిరింపులకు తలఒగ్గకూడదు. అ॥కార్య॥ 4:18-20, ఈ లోకాధికారుల యెదుట కూడా ధైర్యముగా మాట్లాడాలి అ॥కార్య॥ 26:28,29. అత్యవసరమైతే మరణాన్ని కూడా వెనుకాడకూడదు. అ॥కార్య॥ 21:13, 25:11, దేహమును చంపుతానని బెదిరించువారి కొరకు అసలు భయపడాల్సిందే లేదు మత్తయి 10:28. **నిజమైన సువార్తసేవ చెయ్యడం అంటే మిలటరీలో జాయిన్ అవ్వడం లాంటిది. చంపడమా చావడమా (Do or Die) లాంటిది.**

అందుకే యషువమెస్సీయ తనసేవకు పిలిచిన శిష్యులను లూకా 14:26లో **"తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు"** అని అన్నాడు. ఏ సేవకుడైనా అందరినీ వదులుకోగలడు, అన్నీ వదులుకోగలడు గాని **"ప్రాణం"** దగ్గరకు వచ్చేసరికి పరిస్థితి ఎలా ఉంటుందో మనం ఎరుగనిది కాదు. కాని **"ప్రాణం"** సహా అత్యవసరమైతే మనం మెస్సీయ కొరకు వదులుకోవాలి. ఇదే విషయాన్ని మత్తయి 10వ అధ్యాయంలో వివరంగా మెస్సీయ తన శిష్యులకు చెప్పాడు.

మీరు నా సేవ చెయ్యండి. మీకు ఈ భూలోకంలో ధనము, ధాన్యము, భూములు, మేడలు, కార్లు ఇస్తానని ఆయన వాగ్దానం చేయలేదు. సత్యమైన సేవ చేసినపుడే శోధనలు వస్తాయి. చంపుతామనే బెదిరింపులు వస్తాయి. ఇది పోరాటపు సేవ. వ్యాపారపు సేవ కాదు. **"ఇరుకు ద్వారమున ప్రవేశింప పోరాడుడి"** అని అంటున్నాడు. పరలోక రాజ్యదార్వమును మూయుచున్న దొంగలతో పోరాటం చెయ్యాలి. బలవంతులు మాత్రమే చొరబడగలరు బలహీనులకు ప్రవేశమే లేదు. (మత్తయి 11:12). మెస్సీయ అడుగు జాడలు చెరిపివేయబడి ఉన్నాయి. యెషయా 3:12. ఆయన మనకు మాదిరిగా ఉంచిన అడుగు జాడలు చెరిపివేస్తున్నారు మీకు తెలుసా?

ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు. వారిని వెంబడించువారు వారిచేత మ్రింగివేయబడుదురు. యెషయా 9:16. అలా మనం మన నాయకులద్వారా మ్రింగి వేయబడకుండా ఉండాలంటే అ॥కార్య॥ 17:11లోని వారివలె లేఖనములను పరిశోధించుచూ ఉండాలి. ఎవ్వరు వాక్యం చెప్పినా వినాలి. అది అలా ఉందో లేదో పరిశీలించాలి. సమస్తమును పరిశీలించి మేలైన దానిని చేపట్టాలి. 1.థెస్స 5:21. ప్రతీ ఆత్మను నమ్మవద్దని పరిశుద్ధ గ్రంథం మనలను హెచ్చరిస్తున్నది 1.యోహాను 4:1, యషువ మెస్సీయ, ఆయన శిష్యులైన అపోస్తలులు వాక్యం బోధించినప్పుడు ప్రజలలో ఎలాంటి స్పందన వచ్చిందో ఇప్పుడు చూద్దాం!

యషువ మెస్సీయ వాక్యం బోధించినప్పుడు, సామాన్య జనులు సంతోషంగా వింటున్నా, శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులు మాత్రం ఎప్పుడూ విరోధభావంతోనే ఉండేవారు. వీరు ధర్మశాస్త్రోపదేశకులు గనుక శుభ్రంగా ప్రజల దశమభాగములు, కానుకలు అన్నీ స్వాహా చేస్తూ, వాక్యమునకు బదులు ఆచారములు మరియు పరమతండ్రికి వ్యతిరేకమైన మానవ కట్టడలు ప్రవేశపెట్టి పబ్బం గడుపుకుంటూ ఉండేవారు. మెస్సీయ ఎప్పుడైతే వాటిని ఖండించేవాడో అప్పుడు మెస్సీయను అపహసించుచూ, గేళి చేయుచూ, రౌడీ గ్యాంగులతో కలిసి బాధిస్తూ ఉండేవారు. ఏ మంచి పని మెస్సీయ చేస్తూ ఉన్నా, ప్రతీ దానికి వారు అడ్డు తగులుతూ ఆయనను చంపి మ్రాను వేసే వరకూ వారు నిద్రపోలేదు. నేడు కూడా ఈ క్రైస్తవ నాయకులతోను, బోధకులతోను పరిస్థితి అలాగే ఉంది. వాళ్ళు సత్యం చెప్పరు చెప్పే వారిని చెప్పనివ్వరు. పైగా సత్యం చెప్పేవారిపై చెడు ప్రచారాలు చేస్తూ ఉంటారు. వాళ్ళని బాధిస్తూ ఉంటారు. అదేవిధంగా అపోస్తలులు బోధించినప్పుడు జరిగింది. **అపోస్తలుడైన సౌలు మారి మెస్సీయను వెంబడించుట మొదలు పెట్టిన దినమునుండి సౌలు రోము పట్టణంలో శిరశ్ఛేధనం చేయబడు వరకూ అతనిని హింసించిన విధానాలు ఎన్నో ఉన్నాయి.** ఎందరో నీతిమంతులు రక్తం చిందించితే దొరికింది మనకీ బైబలు. ఇప్పుడు బైబిలు పట్టుకొన్న ప్రతీవాడు దానితో వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారం అయ్యినా, ప్రజలను అగ్నిగుండానికి నడిపించే వ్యాపారం అయ్యినా ప్రమాదకరమే కదా! కృప కాలం అని ఎవరికి యిష్టమైన రీతిలో వారు బోధించుచూ సత్యమనే అసత్యమని అంటున్నారు. యషువ మెస్సీయ భూలోకానికి వచ్చి ధర్మశాస్త్రమే కొట్టి పారేశాడని, కాలములు – దినములు మార్చివేశాడని దొంగ బోధలు చేస్తున్నారు. ఒక విషయానికి సంబంధించిన వాక్యములు వేరొక విషయానికి ముడిపెట్టి విశ్వాసులను భ్రష్టులుగా తయారు చేస్తున్నారు. కేవలం వాళ్ళ అహంకారానికి, స్వార్ధానికి విశ్వాసులకు పాడుచేస్తున్నారు.

విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. అ॥కార్య॥ 4:32 అని లేఖనములు చెప్తుంటే ఇప్పుడేంటి ఇన్ని హృదయాలు? ఇన్ని ఆత్మలు? ఇవన్నీ మోసకరమైన మానవ హృదయం నుండి పుట్టినవి కాక, మెస్సీయ నుండి పుట్టినవా? క్రైస్తవ్యం అంతా ప్రేమ (1.కొరింథీ 13వ అధ్యాం) మీద ఆధారపడి ఉన్నదని చెప్పే క్రైస్తవ బోదకులందరిలోనూ ప్రేమ ఎక్కడుంది? నిజంగా వీళ్ళ మధ్య ప్రేమ ఉంటే ఇన్ని డినామినేషన్లుగా ఎందుకు విడిపోయారు? ఎవరి సేవ వారిది అనుటకు వాక్యాధారమేది? అసలు పరమతండ్రి భయం ఎవరిలో ఉంది? **కనీసం నరకభయం కూడా కనిపించడం లేదే?**

ఆనాడు మెస్సీయ, అపోస్తలుల బోధకు స్పందించిన వారిని, ఇప్పుడు ఎలా స్పందిస్తున్నారో వీరిని లేఖనాల ద్వారా చూద్దాం!

1. **ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని దుఃఖపడుచు వెళ్లిపోయెను మత్తయి 19:22, మార్కు 10:32**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఎప్పుడైనా ఇలా ముఖం చిన్నబుచ్చుకున్నారా?
2. **ఆయన విషయమై అభ్యంతరపడిరి ............. మత్తయి 13:26**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఎప్పుడైనా అభ్యంతరపడ్డారా?
3. **వారాయనను అపహసించిరి ..................... మత్తయి 9:24**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఎప్పుడైనా ఆయన సేవకులను అపహసించారా?
4. **ఆయనను ఏలాగు సంహరింతుమా అని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి ................................. మత్తయి 12:14**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా చంపాలని వాళ్ళకు విరోధమైన ఆలోచనలు ఎప్పుడైనా చేసారా?
5. **ఆయనను అధికారులకు అప్పగించారు .......... మత్తయి 27:1**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా ఈలోకాధికారులకు అప్పగించారా? ఆయన సేవకులనెవరినైనా పోలీస్ స్టేషన్లకి, కోర్టులకి అప్పగించారా? (ఒక్క బోధ విషయంలోనే సుమా!)
6. **ఆయన మతి చలించియున్నదని చెప్పి ఆయనను పట్టుకొనబోయిరి ..................................................... మార్కు 3:21**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా మెంటల్ గాళ్ళని, పిచ్చోళ్ళని పేర్లు పెట్టి త్రోసివేసారా?
7. **తమ్మును గూర్చియే చెప్పెనని గ్రహించి, ఆయనను పట్టుకొన సమయము చూచుచుండిరి ..................... మత్తయి 21:45**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఎప్పుడైనా మీ గూర్చే ప్రసంగం చేసాడని ఆయన సేవకులనెవరినైనా పట్టుకోవాలని చూసారా?
8. **అప్పుడు వారు వెఱ్ఱికోపముతో నిండుకొని, యషువను ఏమి చేయుదుమా అని ఒకరినొకరు మాటలాడుకొనిరి . లూకా 6:11**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులపై ఎప్పుడైనా వెఱ్ఱి కోపం తెచ్చుకున్నారా? ఏమి చేస్తే బాగుంటుంది అని ఆయన సేవకుల విషయంలో ఆలోచించారా?
9. **ఆయనను చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెతుకుచుండిరి ................................ మత్తయి 26:21**
   ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఏ సేవకుడినైనా చంపాలని గాని, చంపేస్తేనే మంచిది అని గాని ఆలోచించారా? పరమతండ్రి సేవకులపై అబద్ధ సాక్ష్యములు ఎప్పుడైనా చెప్పారా?
10. **ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారు .. మత్తయి 22:45,46**
    ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులెవరైనా వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారా?
11. **వారాయనను పట్టి ఈడ్చుకొనిపోయి .............. లూకా 22:54**
    ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకుల నెవరినైనా కొట్టడం, దొర్లించటం, తన్నడం, మొ॥నవి చేసారా?
12. **ఆయన మీద రువ్వుటకు రాళ్ళు ఎత్తిరి ........ యోహాను 8:59**
    ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులపై చేతులెత్తి కొట్టబోయారా? కర్రగాని, కత్తిగాని తీసుకునికొట్టడాన్కి వెళ్ళారా?
13. **వాడు దయ్యము పట్టినవాడు వెఱ్ఱివాడు వానిమాట ఎందుకు వినుచున్నారనిరి ............................. యోహాను 10:20**
    ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా ఇలా సాతానుగాడని, దయ్యం అని, మెంటల్‌గాడని అన్నారా?
14. **ఆయన మీద నింద పగబట్టి ఆయన మీద నేరము మోపవలెనని..... లూకా 11:54**
    ☞ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకుల ఎవరి మీదనైనా నింద పగబట్టారా? ఏదో నేరం మోపుదామని ప్రయత్నించారా?
15. **వారొకే పట్టుగా కేకలువేసి, వీనిని మ్రానుకేయమని అడిగిరి . లూకా 23:23**
    ☞ విశ్వాసులు / బోధకులైన మీరు దొమ్మిగా ఆయన సేవకులెవరి మీదకైనా వెళ్ళారా? ఏదో ఒకటి చేసెయ్యమని కేకలు వేసారా?

**16. యూదులు అతని చంపనాలోచింపగా ..... అ॥కార్య॥ 9:23,29**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా చంపాలనే ఆలోచన చేసారా?

**17. మత్సరముతో నిండుకొని దూషించుచూ, సౌలు చెప్పిన వాటికి అడ్డము చెప్పిరి ............................... అ॥కార్య॥ 13:45**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా దూషించుచూ కౌంటర్ వాక్యాలు తీస్తున్నారా?

**18. సౌలునకును - బర్నబాకును హింస కలుగజేసి వారిని తమ ప్రాంతములనుండి వెళ్ళగొట్టిరి ............... అ॥కార్య॥ 13:50**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు భక్తిమర్యాదలు గల స్త్రీలను ఎవరినైనా పురికొల్పి ఆయన సేవకులకు హింస కలుగజేసారా? మీ ప్రదేశముల నుండి వారిని వెళ్ళగొట్టారా?

**19. యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులలో సహోదరుల మీద పగ పుట్టించిరి.......................... అ॥కార్య॥ 14:2**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు అల్లరి జనాంగమును పరమతండ్రి సేవకులపై పురి గొల్పారా? ఆయన సేవకులపై పగ పుట్టించే పనులు చేసారా?

**20. అన్యజనులును యూదులును తమ అధికారులతో కలిసి వారి మీద పడివారిని అవమానపరచి రాళ్ళు రువ్విచంపవలెనని యుండిరి ...... అ॥కార్య॥ 14:6**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకుల విషయంలో ఇలాంటి కుట్ర ఆలోచనలు ఏమైనా చేసారా? అధికారులకు లంచాలు యిచ్చి యిలాంటి దుర్మార్గపు పనులు ఏమైనా చేసారా?

**21. యూదులు వచ్చి జనసమూహములను తమ పక్షముగా చేసుకొని సౌలు మీద రాళ్లు రువ్వి. .................... అ॥కార్య॥ 14:19**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు మాబ్ మనుష్యులతో కలిసి ఆయన సేవకులకు హాని తలపెట్టారా? దొంగ దెబ్బ తీయాలని చూసారా? ఏ సేవకుడినైనా చంపాలని ప్రయత్నించారా?

**22. ఆమె యజమానుల తమ లాభసాధనము పోయెనని చూచి, సౌలును సీలను పట్టుకొని గ్రామపు చావిడిలోనికి అధికారుల యొద్దకు ఈడ్చుకొని పోయిరి ......................... అ॥కార్య॥ 16:19**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు మీ సంఘానికి గాని, మీ మిషనుకి గాని, మీకు గాని లాభసాధనం పోతుందని ఆయన సేవకులను బాధలకు గురిచేసారా?

**23. అయితే యూదులు మత్సరపడి పనిపాటు లేక తిరుగు కొందరు దుష్టులను వెంటబెట్టుకొని గుంపులు కూర్చి పట్టణమెల్ల అల్లరిచేయుచు యాసోను ఇంటి మీద పడి ... అ॥కార్య॥ 17:5**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు ఇలాంటి పనికిమాలిన గ్యాంగులతో కలిసి ఆయన సేవకులను అల్లరి చేసారా?

24. **సౌలు ఎలోహీం వాక్యము ప్రకటించుచున్నాడని తెలుసుకొని అక్కడికిని వచ్చి జనసమూహములను రేపి కలవరపరిచిరి....... అ॥కార్య॥ 17:3**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకుల మీటింగుల యొద్దకు వెళ్ళి అల్లర్లు చేస్తున్నారా?

ఈ రిపరెన్సులు కూడా చదవండి. ...... అ॥కార్య॥ 17:18-19, 32,33, 18:5-7,12,13, 19:26-40, 21:27-36

**25. అప్పుడు ఇటువంటివాడు బ్రతుకతగదు, భూమి మీద ఉండకుండ వానిని చంపివేయుడని కేకలు వేసిరి. అ॥కార్య॥ 22:22**

☛ విశ్వాసులు / బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా వీళ్ళు చస్తే బాగుండునని గాని, ఎవరైనా వీళ్ళని చంపేస్తే బాగుండునని గాని అనుకున్నారా?

అందుకే సువార్త సేవకు వచ్చువాడెవడైనా **"తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే"** (లూకా 14:26) వాడు ఆయన శిష్యుడు కానేరడు.

మెస్సీయ సేవకులు మెస్సీయవలెనే బోధిస్తారు. మెస్సీయవలెనే జీవిస్తారు. అవసరమైతే మెస్సీయవలెనే చస్తారు. మెస్సీయవలెనే బోధిస్తే, మెస్సీయకు వచ్చిన శోదనలే మీకు వస్తాయి. అపోస్తలుడైన సౌలు మెస్సీయవలె బోధించాడు. మెస్సీయవలెనే మరణించాడు. **మెస్సీయనుపోలి జీవించాలనుకున్న ఏ సేవకుడై నా మెస్సీయ వలెనే మరణిస్తాడు. గనుక మరణం అనేది మెస్సీయ సేవకునికి ఏమీ కాదు.**

శిష్యుడు బోధకునికంటె అధికుడుకాడు; దాసుడు యజమానుని కంటె అధికుడుకాడు. శిష్యుడు తన బోధకునివలెను దాసుడు తన యజమానివలెను ఉండిన చాలును. మత్తయి 10:24,25.

ఎలోహీం దూతనువలెను, మెస్సీయయషువ వలెను నన్ను అంగీకరించితిరి. గలతీ 4:14. అని సౌలు అంటున్నాడు.

నేను మెస్సీయను పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్నుపోలి నడుచుకొనుడి. 1.కొరింథీ 11:1.

# ఆదికాండములో ధర్మశాస్త్రము

బ్రదర్. సిహెచ్. చంద్రశేఖర్

సర్వాధికారియైన యషువ మెస్సీయ నందు ప్రియ విశ్వాసులారా! ప్రస్తుత కాలములో ధర్మశాస్త్రమును గూర్చి అవగాహనలేని అనేక క్రైస్తవ బోధకులు అనేక రకములుగా వాదించుచున్నారు. అయితే లేఖనాల వెలుగులో సత్యమును అందరు పరిశీలించవలసిన అవసరత ఎంతైన ఉంది అనేది ముందుగా గ్రహించాలి.

అపొ॥ సౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక 3:17లో **"430 సంవత్సరాల తరువాత వచ్చిన ధర్మశాస్త్రము"** అన్న ఒక్క వాక్యమును తీసుకొని అనేక క్రైస్తవ బోధకులు 430 సంవత్సరాల తరువాత ధర్మశాస్త్రము ఇవ్వబడినదిగాని అంతకు ముందు ధర్మశాస్త్రము లేదు అని అపోహపడుచు వాక్య సత్యమును గ్రహించక అనేకులకు అపార్ధాలనే బోధిస్తున్నారు. వీరి యొక్క వాదనలో నుండే ఒక సందేహము మీకు ఏర్పడవచ్చును. అది ఏమిటంటే 430 సంవత్సరాలకు పూర్వము ధర్మశాస్త్రము లేకపోతే సృష్టికర్త అయిన పరమతండ్రి ఆనాటి భక్తులను అధర్మములోనే ఉంచియున్నాడా? అయితే సర్వశక్తిమంతుడైన పరమతండ్రి వారిని అందరిని అధర్మములో ఉంచలేదు. వారికి తన ధర్మమును నేరుగా ఆయనే వారికి తెలియజేసెను గనుకనే వారికి **అర్పణలు చెల్లించాలని, ప్రార్ధనలు చేయాలని, బలిపీఠములను కట్టాలని పదియవ భాగము ఇవ్వాలని తెలిసినది.** వీటిని అన్నింటిని లేఖనాలలో మనం పరిశీలన చేద్దాం.

ఆదికాండము : 3:3 - కొంత కాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యావెకు అర్పణగా తెచ్చెను.

ఆదికాండము : 4:4 - హేబెలు కూడా తన మందలో తొలిచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను.

వీరి ఇద్దరికి వాటిని యావె యొద్దకు తెమ్మని చెప్పిన వారు ఎవరు? తొలిచూలు వాటిని, క్రొవ్విన వాటిని అర్పణగా తీసుకు రమ్మని అర్పించమని ఎవరు చెప్పియున్నారు? సృష్టికర్త అయిన యావె తండ్రి కాదా? 430 సంవత్సరాల తరువాత వచ్చిన ధర్మశాస్త్ర గ్రంథములో తండ్రి ఈ మాటలను చెప్పలేదా? నిర్గమ 22:29 నీ మొదటి సస్యద్రవ్యములను అర్పింపతడవు చేయకూడదు. గనుక గ్రహించండి పరమతండ్రి ముందుగా **ఆదికాండములో చెప్పిన వాటినే తరువాత ధర్మశాస్త్రముగా వ్రాతపూర్వకంగా 430 సంవత్సరాల తరువాత ఇచ్చియుండెను.**

నరహత్య చేయవద్దని పరమతండ్రి ముందుగా వారికి చెప్పకపోతే కయీనుకు ఎలోహీం దోష శిక్షను ఎందుకు విధించాలి? ఆది 4:8-13. సృష్టికర్త ముందుగానే తన ధర్మమును వారికి తెలియజేసెను లేకపోతే అక్కడ కయీను హత్య చేయవద్దని (చంపవద్దని) నీవు నాకు ఎప్పుడైనా చెప్పితివా? అని పరమతండ్రిని అడిగే వాడె కదా! ఆది 9:5. ఆలోచించండి. ఎనోషు పుట్టిన తరువాత యావె నామమున ప్రార్ధించుట ఆరంభమైనది ఆది 4:26 ఇక్కడ ఎవరు వీళ్ళను ప్రార్ధించమని చెప్పారు? కృతజ్ఞతాస్తుతులను చెల్లించమన్నారు? అసలు ప్రార్ధన అంటే ఏమిటో, ఎలా చెయ్యాలో, ఎవరికి చెయ్యాలో ఎందుకు చెయ్యాలో వారికి ఎవరు నేర్పించియుంటారు? ఎందుకు నేర్పించియుంటారు? గ్రహించండి ప్రియులారా! పరమతండ్రి కాదా? ఆయన చెప్పకుండా వీళ్ళకు ఎలా ఇవి అన్ని తెలిసినవి ఇంకా అనేక చోట్ల అనేకసార్లు పితరులు బలిపీఠములను కట్టి ప్రార్ధించినట్లుగా మనం వాక్యంలో పరిశీలిద్దాం.

1. అప్పుడు నోవాహు బలిపీఠము కట్టి ................. ఆది 8:20.
2. యావె అబ్రామునకు ప్రత్యక్షమయి - నీ సంతానమునకు ఈ దేశమునిచ్చెదనని చెప్పగా అతడు తనకు ప్రత్యక్షమైన యావెకు ఒక బలిపీఠము కట్టెను ఆది 12:7.
3. అక్కడ యావెకు బలిపీఠమును కట్టి యావె నామమున ప్రార్ధన చేసెను... ఆది 12:8.
4. తాను మొదట బలిపీఠమును కట్టిన చోట చేరెను ........ ఆది 13:4.
5. అప్పుడు అబ్రాము తన గుడారమును తీసి హెబ్రోనులోని మమ్రే దగ్గర నున్న సింధూర వృక్షవనములో దిగి అక్కడ యావెకు బలిపీఠమును కట్టెను ............................... ఆది 13:18.
6. ఆయన - మూడేండ్ల పెయ్యను, మూడేండ్ల మేకను మూడేండ్ల పొట్టేలును ఒక తెల్ల గువ్వను, ఒక పావురపు పిల్లను నా యొద్దకు తెమ్మని అతనితో చెప్పెను ........................... ఆది 15:9.
7. అబ్రాహాము అక్కడ బలిపీఠమును కట్టి, కట్టెలు చక్కగా పేర్చి తన కుమారుడగు ఇస్సాకును బంధించి ఆ బలిపీఠముపై నున్న కట్టెల మీద ఉంచెను ....................................... ఆది 22:9.
8. అక్కడ అతడొక బలిపీఠము కట్టించి యావె నామమున ప్రార్దన చేసి అక్కడ తన గుడారము వేసెను ................ ఆది 26:25.
9. అక్కడ ఒక బలిపీఠము కట్టించి దానికి ఏల్ ఎలోహేయి యిశ్రాయేలు అను పేరు పెట్టెను.................................. ఆది 33:20.

నేడు **ప్రార్ధన** అంటే ఏమిటో తెలియని విశ్వాసులు ఎవరు లేరు . కాని మొట్టమొదటిగా ప్రార్ధన ఎవరు చేసారో, ఎప్పుడు చేసారో తెలియని వారు అనేకులు

1. "మరియు షేతునకు కూడ కుమారుడు పుట్టెను; అతనికి ఎనోషను పేరు పెట్టెను. అప్పుడు యావె నామమున ప్రార్ధన చేయుట ఆరంభమైనది ....................................... ఆది 4:26.
2. కాబట్టి ఆ మనుష్యుని భార్యను అతని కప్పగించుము; అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్ధన చేయును ................. ఆది 20:7.
3. అబ్రాహాము ఎలోహీంను ప్రార్ధింపగా ఎలోహీం అబీమెలెకు అతీమలికును అతని భార్యను అతని దాసీలను బాగుచేసెను ఆది 20:17.
4. అబ్రాహాము బేయేర్షెబాలో ఒక పిచుల వృక్షము నాటి అక్కడ నిత్య ఎలోహీమైన యావె పేరట ప్రార్ధన చేసెను............. ఆది 21:33.
5. సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింప బయలు వెళ్లి ఆది 24:63.
6. ఇస్సాకు భార్య గొడ్రాలు గనుక అతడు ఆమె విషయమై యావెను వేడుకొనెను. యావె అతని ప్రార్ధన వినెను గనుక అతని భార్యయైన రిబ్కా గర్భవతి ఆయెను.............................. ఆది 25:21.
7. అప్పుడు ఇశ్రాయేలు తన మంచపు తలాపి మీద వంగి ఎలోహీంకు నమస్కారము చేసెను ................................ ఆది 47:31.

ఆ కాలమందే వారు తండ్రికి ప్రార్ధించినారు. తండ్రి వారిని కోరిన వాటిని ఆయనకు అర్పించినారు. ప్రతీ విషయము ధర్మశాస్త్రములోనిది యావత్తు ముందుగా తన యొక్క భక్తులకు పరమతండ్రి ఆరంభ సమయములోనే వారితో ఉండి మాట్లాడి నేర్పించుట జరిగినది లేకపోతే ప్రార్ధన అంటే ఏమిటి? ఎవరికి చెయ్యాలి? అనేవి వారికి ఎలా తెలిసినవి. తండ్రి నేర్పితేనే అవి వారికి తెలిసినవి. ఉదాహరణకు : **పవిత్ర అపవిత్ర ఆహార జంతువులను గూర్చి** లేవి 11 అధ్యా. లోనే చెప్పబడినది. కాని ముందునే అది నోవాహు ఓడలో స్పష్టముగా పవిత్ర అపవిత్ర జంతువులను గూర్చి వ్రాయబడినది. ఆది 7:1-2,8,9. కనుక గ్రహించండి తండ్రి ముందుగానే ధర్మశాస్త్రమునకు పూర్వమే తన యొక్క భక్తులు పవిత్ర అపవిత్ర బేధములను ఎంచే వారినిగా ఉండుటకు వారికి ఈ విషయములు తెలియజేయబడినవి.

**పదియవ వంతు :** ఈ పదియవ వంతు అనగా ధశమ భాగము ఇది ధర్మశాస్త్రము (నిర్గమ 23:19, లేవీ 27:30, సంఖ్యా 18:24, ద్వితీ 18:4). చెప్పబడినది అయితే ముందుగా ఇక్కడ షాలేము రాజైన మెల్కీసెదెకు ఎందుకు దశమ భాగమును తీసుకొనెను ఎందుకంటే 430 సంవత్సరాలకు ముందుగానే ధర్మశాస్త్రము ఉంది అది తండ్రి ద్వారా వాళ్ళు విని నేర్చుకున్నారు గాని వాళ్ళ శిలాఫలకం మీదగాని, చర్మపు చుట్టల మీదగాని వాటిని అక్షరములుగా పొంది యుండలేదు.

"మరియు షాలేము రాజైన మెల్కీసెదెకు రొట్టెను ద్రాక్షారసమును తీసికొని వచ్చెను. అతడు సర్వోన్నతుడగు ఎలోహీంకు యాజకుడు. అప్పుడతడు అబ్రామును ఆశీర్వదించి - ఆకాశమునకు భూమికిని సృష్టికర్తయును సర్వోన్నతుడునైన ఎలోహీం వలన అబ్రాము ఆశీర్వదింపబడును గాక అనియు నీ శత్రువులను నీ చేతికప్పగించిన సర్వోన్నతుడగు ఎలోహీం స్తుతింపబడును గాక అనియు చెప్పెను. అప్పుడతడు అన్నిటిలో ఇతనికి **పదియవ వంతు** ఇచ్చెను" ఆది 14:18-20. ఇక్కడ పదియవ వంతును ఇవ్వమని అబ్రామునకు ఎవరు చెప్పెను? ఎంతో అంత, ఎన్నో కొన్ని ఇవ్వవచ్చును కదా? ఖచ్చితంగా పదియవ వంతును ఎందుకు ఇచ్చెనో అర్థం అవుచున్నదా? అయినను షాలేము రాజు ఎవరు అంటే అతడు సర్వోన్నతుడగు ఎలోహీంకు యాజకుడు అయితే ఆదికాండంలో యాజకుడేంటి? 430 సంవత్సరాల తరువాత కదా! యాజకుడు రావలసినది? విశ్వాసులు గ్రహించాలి కొంతమంది వాక్య వివరణ తెలియని వారు ఆదికాండంలో ఎవరు పరమతండ్రి యొక్క విశ్రాంతి దినాలను ఆచరించలేదని దురభిప్రాయ పడుచున్నారు. విశ్రాంతి దినాలు తెలియకపోతే దశమ భాగాలను గూర్చి వాళ్ళకు ఎలా తెలుస్తుంది **"ఏలయనగా అబ్రాహాము నామాట విని నేను విధించిన దాని నా ఆజ్ఞలను, నా కట్టడలను, నియమములను గైకొనెనని చెప్పెను" ఆది 26:5.** అయితే ఈ వాక్యంలో 5 విషయములను మనం గ్రహించవచ్చు. 1. నామాట విని 2. నేను విధించిన దానిని 3.నా ఆజ్ఞలను 4. నా కట్టడలను 5. నా నియమములను. వీటిలో అబ్రాహాము ఆయన మాట విని ఆప్రకారముగా చేసినట్లు అందరికిని బాగుగా తెలియబడిన విషయమే అయితే ఆయన విధించిన విధి ఏమిటి? ఆయన ఆజ్ఞాపించిన ఆజ్ఞలు ఏమిటి? ఆయన కట్టిన కట్టడలు ఏమిటి? ఆయన నియమించిన నియమములు ఏమిటి? వీటి అన్నిటిలోను విశ్రాంతి దినాలు ధర్మశాస్త్రమును ఉండెను. ఇంకను కొన్ని విషయములను పరిశీలిద్దాం.

1. దొంగతనము చేయవద్దని ధర్మశాస్త్రములోనే వ్రాయబడినది అయితే ఇక్కడ దొంగతనము తప్పు కాదా?
2. వ్యభిచరింపవద్దని ధర్మశాస్త్రములోనే వ్రాయబడినది గాని ఆదికాలములో గాని ఆదికాండములోగాని ఎవరికి చెప్పలేదు కదా!

అయితే ఇక్కడ వ్యభిచారం తప్పు కాదా? దీనికి వాక్య విరోదులైన వారును ధర్మశాస్త్రము లేదని చెప్పువారును ధర్మ విరోధులును వివరణ యివ్వవలసి ఉంటుందని గ్రహించండి.

వ్యభిచారం తప్పు కాకపోతే యోసేపు అక్కడ ఆ పాపం చేయవచ్చు కదా! ఎందుకు చేయలేదు. యోసేపుతో గాని పూర్వీకులతోగాని వ్యభిచరింపవద్దని పరమతండ్రి చెప్పెనా? అయితే ఎందుకు యోసేపు **- "కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి ఎలోహీంకి విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను" ఆది 39:9.** అయితే అప్పుడు పాపములకు (నేరాలకు) శిక్షలు లేవా? అవి ధర్మశాస్త్రములోనే వ్రాయబడినవి కదా? పాపము నిరూపణకు సాక్ష్యములు లేవా? పోతిఫర్ భార్య ప్రజలను, రాజును, భర్తను నమ్మించడానికి దేనిని సాక్ష్యముగా ఉపయోగించినదో అందరికి తెలుసు. గనుక ప్రియులారా గమనించండి **ధర్మశాస్త్రం భూమికి పునాది వేసినప్పటి నుండి ఉంది అది నిరంతరము ఉంటూనే ఉంటుంది.** యూదా యొక్క కోడలు గర్భము ధరించినది తెలుసుకొని విధవరాలు కదా ఎలా గర్భవతి అయినది అని అనుకొని ఆమె పాపము చేసినది ఆమెను మరీ కఠినముగా శిక్షించాలి అని అంటున్నాడు.

రమారమి మూడు నెలలైన తరువాత - నీ కోడలగు తామారు జారత్వము చేసెను; అంతే కాక ఆమె జారత్వము వలన గర్భవతియైనదని యూదాకు తెలుపబడెను. అప్పుడు యూదా - ఆమెను బయటికి తీసుకొనిరండి, **"ఆమెను కాల్చి వేయవలెనని చెప్పెను"** ఆది 38:24. గనుక నీతి విరోధక్రియలు, ధర్మ విరోధక్రియలు అన్ని వాటి శిక్షలు అన్నింటిని ముందుగానే తండ్రి వారికి తెలియజేసెనని గ్రహించండి. ఇప్పుడు అర్థం అవుచున్నదా? అబ్రాహాము ఆయన విధించినది. ఆయన ఆజ్ఞలు, ఆయన కట్టడలు, ఆయన నియమములు గైకొన్నాడంటే అవి ఏమిటో, **ఆదికాండములో ముందుగా చెప్పబడినవే 430 సంవత్సరాల తరువాత వాటిని ధర్మశాస్త్రపు ఆజ్ఞలుగా (613) శాసనములుగా, కట్టడలుగా, విధులుగా, ఆచారములుగా, నిబంధనలుగా, నిత్య నిబంధనలుగా ఇవ్వబడినవని వాక్య మర్మమును గ్రహించండి.**

ప్రియ విశ్వాసులారా! ఈ లోకంలో అనేక లక్షలమంది తామే గొప్ప జ్ఞానులము అనుకొని పరమతండ్రి యొక్క వాక్యమునకు విరోధముగాను, విభిన్నముగా, పూర్ణ వ్యతిరేకముగాను వాదిస్తు వారి యొక్క అవివేక వాదనలను, అప్రయోజనమైన సిద్ధాంతములను, విశ్వాసులలో బలముగా చొప్పించుచున్నారు గనుక ఒక్కసారి ఆలోచన చెయ్యండి. తండ్రి తన ఆత్మావేశము చేత, ప్రేరణ చేత వ్రాయించిన లేఖనములను కొందరు ఈ కాలంలో చెల్లుబాటు కావు. అవి పురాతన కాలమునకే. అవి కేవలం యిశ్రాయేలీయులకే, కేవలం యూదులకే. ఒక ప్రత్యేక జనాంగానికే అని వాటి యొక్క నిజరూపమును గుర్తించలేని దురదృష్టకరమైన స్థితిలో ఉన్నారు. అయితే తండ్రి తన సంకల్పమును అనాది కాలమునుండే అన్నింటిని తన గ్రంథమందు పొందుపరచినారు. తండ్రి యొక్క నిత్య రాజ్యము ఉన్నదని నీతియుక్తమైన జీవిత అనంతరము తండ్రి తన యొద్దకు తీసుకు వెళతాడని ఆయన యొక్క ప్రజలకు ముందుగానే తెలియును. మనం హానోకును అతని ప్రవర్తనను చూస్తే అది అర్థం అవుతుంది.

"హానోకు దినములన్నియు మూడువందల అరువదియైదేండ్లు. హానోకు ఎలోహీంతో నడచిన తరువాత ఎలోహీం అతనిని తీసుకొనిపోయెను గనుక అతడు లేకపోయెను" ఆది 5:23,24. పరమతండ్రి అతనిని తీసుకొనిపోయెను అని ఉంది ఎక్కడికి తీసుకొని పోయెను అతడు ఎందుకు లేకపోయెను. మిగిలిన వాళ్ళ అందరిని గూర్చి అప్పుడతడు మృతి బొందెను అని వ్రాయబడినది. ప్రతీ ఒక్కరిని గూర్చి అలాగే వ్రాయబడినది గాని హానోకు విషయంలో మాత్రం అలా లేదు ఎందుకని అతడు పరమతండ్రితో నడచినవాడు గనుక అందరివలే కాకుండా తండ్రిని ప్రేమించి ఆయన మార్గంలో చక్కగా నడచిన వాడై మృతి బొందక మిగిలిన వారికి భిన్నముగా నుండెను దీనిని బట్టి మృతి బొందకుండా నివశించు ప్రదేశము ఒకటి ఉన్నది అని, అది పరమతండ్రితో సహవాసం చేసే వారికే అది ఉన్నది ఆదికాలములోనే స్పష్ఠముగా తెలియపాటు చేయబడినది. అలాగే పరమతండ్రి యొక్క గ్రంథము ఒక్కటి ఉన్నదని అది ఆయన వద్ద మాత్రమే ఉన్నదని, దానిలో తండ్రికి నమ్మకమైనవారి పేర్లు మాత్రమే వ్రాయబడతాయని, ఆ పేర్లు గలవారే ఆయన యొక్క నిత్యరాజ్యములో చేర్చబడతారని తెలియబడుచున్నది - "అయ్యో నీవు వారి పాపమును ఒక వేళ

# సంపాదకీయం

చాలామంది క్రైస్తవ బోధకులు "సబ్బాతు"కు వ్యతిరేకంగా చాలా పుస్తకాలు వ్రాసారు. చాలా చోట్ల చాలా నీచంగా సబ్బాతీయులపై ప్రసంగాలు చెయ్యడం, ఛాలెంజ్‌లు చెయ్యడం నేను విన్నాను. చాలా వరకూ వారు వ్రాసిన పుస్తకాలన్నీ చదివాను. వాళ్ల ప్రసంగాలు కూడా నాకు తెలుసు. అయితే వీళ్లెవరికీ సెవంతడే అడ్వంటిస్టులు గాని లేక ఇతర గ్రూపులైన సబ్బాతు వారు సమాధానం చెప్పకపోవడంతో, వీరు బోధించేదే సత్యమని భ్రమపడుచూ అడ్డూ అదుపులేని విధంగా పేట్రేగిపోతున్నారు. ఇట్టి అబద్ధ బోధకులకు సరియైన సమాధానం వాక్యప్రకారం చెప్పాలనే దృఢ సంకల్పంతో "అబద్ధబోధకుల ఆదివారం ఆరాధన, అబద్ధ బోధకుల గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే, అబద్ధ బోదకుల క్రిస్మస్" మొ॥గు పత్రికలు నేను ప్రింట్‌చేసి క్రైస్తవ ప్రపంచానికి అందించాను. దానితో కొంచెం ఈ అబద్ధ బోధకులకు బ్రేక్ పడింది. విశ్వాసులు సహితం ఆలోచించడం మొదలు పెట్టారు. బైబిలు తిరగేసి పరిశీలిస్తున్నారు. అందునుబట్టి పరమతండ్రికి వందనములు.

ముఖ్యంగా "సబ్బాతు"కు వ్యతిరేకంగా బోధించే బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధాలు ఏమంటే :

**1. ఆదివారం పునరుత్థాన దినం ...................................... మార్కు 16:9**

**2. ఆదివారం రొట్టె - ద్రాక్షారసం .................................. అ॥కార్య॥ 20:7**

**3. ఆదివారం చందా ఎత్తడం.................................. 1.కొరింథీ 16:1-3**

ఈ మూడు రిఫరెన్సుల మీద వీళ్ల అబద్ధబోధ కట్టబడి ఉంది. దీనికి తోడు మెస్సీయ వచ్చి ధర్మశాస్త్రం కొట్టి పారేశాడని కొలస్సీ 2:15-17, ఎఫెస్సీ 2:14 చూపిస్తారు.

సహజంగా క్రైస్తవ విశ్వాసులకు ఉన్న బలహీనత ఏమంటే, ఎవరైనా ఏదైనా ఒక వాక్యం చూపించగానే దాని ముందు వెనకలు ఆలోచించకుండా నమ్ముతారు. దానిని ఆసరాగా తీసుకొని బోధకులు క్యాష్ చేసుకుంటున్నారు. వాళ్లని బోధకులు కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారు. ఎవరైనా కొంచెం (వాక్యంలో బలంగా ఉంటే) వాళ్లకి బోధకులు దూరంగా ఉంటారు.

యోసేపు చొక్కా చూసి యాకోబు మోసపోయాడు (ఆది 37:31-35). యోసేపు చొక్కా చూసి పోతీఫర్ మోసపోయాడు (ఆది 39:6-20).

సత్యమైనది దూరముగాను బహులోతుగాను ఉన్నది, దాని పరిశీలన చేయగలవాడెవడని (ప్రసంగి 7:24) ప్రసంగి ప్రశ్నించుచున్నాడు. నిజమనేది నిలకడ మీద తెలుస్తాది గాని చూపించే సాక్ష్యం మీద ఆదారపడిలేదు. (అది సాక్ష్యమా? అబద్ద సాక్ష్యమా?) అది వాక్యమా? లేక వారి అబద్ధమును కప్పిపుచ్చుకొనుటకు వాడుకుంటున్న వాక్యమా? అనునది సత్యాన్వేషులు కనిపెట్టాలి. వారు మాత్రమే కనిపెట్టగలరు.

దావీదు మహారాజు తెకోవ స్త్రీని (2.సమూ 14:1-21) కనిపెట్టినంత చక్కగా అబ్షాలోమును (2.సమూ 13:1-21). కనిపెట్టిఉంటే, తామారు జీవితం నాశనమయ్యేది కాదు.

**అటులనే విశ్వాసులైన మీరు ముందు మీ బోధకులను కనిపెట్టడండి. మీరు ఎంతసేపూ ఇతర బోధకులు చెప్పేది తప్పు, ఇతర బోధకులు అబద్ధ బోధకులు అనుకుంటున్నారు గాని, మీ బోధకులే / మీ అయ్యగారే అబద్ధ బోధకులేమో కొంచెం కనిపెట్టి చూడండి. సత్యమేదో మీకే తెలుస్తుంది.**

చూడండి, మన మాదిరి మన గురువు మెస్సీయ సాతానుని ఎలా కనిపెట్టాడో : మత్తయి 4:1-11, సాతానుకు ఎలా సమాధానం చెప్పాడో చూసారు గదా! పేతురులో ఉన్న సాతానుని కూడా ఎలా పసిగట్టాడో అదీ చదవండి మత్తయి 16:22-23.

గనుక అబద్ధబోధకులు చూపించే వాక్యములలో ఉన్న అబద్దాలు ఇపుడు పరిశీలిద్దాం!

**1. మెస్సీయ పునరుత్థాన దినం ఎప్పుడు? :** పస్కా పశువుగా (1.కొరింథీ 5:7) మెస్సీయ నీసాను 14వ తేదీన (సంఖ్యా 28:14) చనిపోయి యోనా ప్రవచన నెరవేర్పుగా (యోనా 1:17 + మత్తయి 12:39,40) మూడు రాత్రుళ్ళు - మూడు పగళ్ళు (Three days and three nights) భూగర్భంలో ఉండి (అంటే 72 గంటలు) నీసాను 17వ తేదీన పునరుత్థానుడయ్యాడు. గనుక "గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే" అనునది అబద్ధ బోధకులు క్రైస్తవులను మోసగించడాన్కి ఉపయోగించిన ఒక అస్త్రం. **బైబిలు తేదీ చెప్తుంటే, ఈ అబద్ధ బోధకులు వారమును చూపించి మోసగిస్తున్నారు.** గనుక బైబిలు క్యాలెండరు ప్రకారం మొదటి నెలయైన నీసాను 14వ తేదీ మరణ దినం నీసాను 17వ తేదీ మెస్సీయ పునరుత్థాన దినం. అది ఆదివారం కాదు.

**2. రొట్టె – ద్రాక్షారసం ఎప్పుడు? :** అ॥కార్య॥ 20:7 వచనం అనేక ఇంగ్లీషు బైబిల్లో శనివారము సాయంకాలమున అని వ్రాయబడి ఉంది. కొన్ని ఇంగ్లీషు బైబిల్లో వారములోని మొదటి దినమున అని ఉంది. ఇంతకీ అది ఎప్పుడు? బైబిలు కాలమానప్రకారం సాయంత్రం నుండి మరుసటి సాయంత్రం వరకూ ఒక రోజు. ఆది1:5, లేవీ 23:32, లూకా 23:54 గనుక అది ఎప్పుడో ఇప్పుడు చూద్దాం. సాయంకాలంతో రోజు ప్రారంభమవుతుంది గనుక అ॥కార్య॥ 20:7 పరిశీలిద్దాం.

| శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు) | ఆదివారం పగలు |
|---|---|
| - సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట | - సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట |
| - అర్ధరాత్రి వరకూ ప్రసంగించుట | - సహోదరులను అస్సులో కలుసుకొనుట |
| - మేడ గదిలో అనేక దీపములుండుట | - ఓడ ఎక్కి మితులేనేకు వెళ్లుట |
| - ఐతుకు మూడవ అంతస్తు నుండి పడపోవుట | |
| - సౌలు క్రిందకి వెళ్లి అతనిని పైకి తెచ్చుట | గమనిక : సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన? |
| - మరళా రొట్టె విరిచి అంటే ఆహారము తినుట | |
| - తెల్లవారు వరకూ విస్తారముగా సంతోషించుట | |
| ఆ ది వా ర ము | |

అపోస్తులుడైన సౌలు 3వ మిషనరీ ప్రయాణంలోని ఒక సన్నివేశం యిది. పులియని రొట్టెల దినములు (నీసాను 15,16,17,18,19,20,21) అయిన తర్వాత మేము ఓడ ఎక్కి పిలిప్పీ విడిచి అయిదు దినములలో (నీసాను 22,23,24,25,26) త్రోయకు వచ్చి, అచ్చట వారి యొద్ద ఏడు దినములు (నీసాను 27,28,29,30, జీవ్ 1,2,3) గడిపితిమి. జీవ్ 4న జరిగిన సంగతులు అ॥కార్య॥ 20:7లో రికార్డు చేయబడినది. అది రాత్రివేళ జరిగిన సంఘటన. పగలు సౌలుగారు ఓడ ప్రయాణంలో ఉన్నాడు. సౌలు ఆదివారం ఆరాధన ఎక్కడ చేసాడు? పగలంతా ప్రయాణంలో ఉంటే ఆరాధన ఎక్కడ జరిపించాడు? గనుక సత్యాన్వేషులు ఆలోచించండి.

**3. ఈ చందా ఎవరికోసమో చూద్దాం!** : 1.కొరింథీ 16:1-3, వరకూ చదివారు కదా! ఒక్క నిమిషం ఆగండి. యూదులు సబ్బాతు దినమున మనీట్రాన్స్‌యాక్షన్స్ చెయ్యరు. సబ్బాతు అంటే విశ్రాంతి దినం అయ్యిపోగానే (మత్తయి 28:1) ఆదివారం వచ్చేస్తుంది గనుక, అప్పుడు ఇచ్చు-పుచ్చుకొను విషయాలు చేస్తారు. గనుక శనివారం సమాజంగాకూడి (హెబ్రీ10:24) ఆరాధనలు ముగిసిన తర్వాత యెరూషలేములోను, యూదయలోను సహోదరులకు కరువు తటస్థించినందున (అ॥కార్య॥ 11:27-30) వారి కొరకై ప్రోగుచేయుచున్న చందా అది. కానుకలు, దశమభాగములు మొ॥గు అర్పణలన్నీ సబ్బాతు దినమున ఆరాధనలో వారు సమర్పిస్తారు. అవి పరమతండ్రికి చెందినవి. ఈ 1.కొరింథీ 16:1-3 చందా కరువులో ఉన్న పరిశుద్ధుల నిమిత్తమైనది. 2.కొరింథీ 9:1-12 అపోస్తులులు కరువులో ఉన్న పరిశుద్ధుల కొరకు చందా పోగుచేసి వారికి పంపిస్తుంటే, ఈ వాక్యం చూపించి ఆదివారం చందా అని కరువులో ఉన్న వారికి యివ్వవలసిన సొమ్ము కూడా ఈ అబద్ధ బోధకులు ప్రజల దగ్గర దోచేస్తున్నారంటే : ఈ ప్రజలకు తెలిసిన వాక్యమేమిటి? వారి బోధకులు చెప్పే సత్యమేమిటి? గనుక ఆలోచించండి.

ఇక ధర్మశాస్త్రం కొట్టివేయబడుటను గూర్చి చూద్దామా! అయితే మత్తయి 5:17 నుండి 48 వరకూ చదవండి. యషువ మెస్సీయ, అపోస్తులులు బోధించినప్పుడు వారు ఉపయోగించినది ధర్మశాస్త్ర గ్రంథమే. 325 ప్రవచనాలు తీసుకొని మత్తయి నుండి ప్రకటన గ్రంథం వరకూ వాటిని వాడుతూ వ్రాసారు. ధర్మశాస్త్రమును కొట్టివేయ రాలేదని (మత్తయి 5:17,18)లో మెస్సీయ చెప్పాడు. అటులనే ధర్మశాస్త్రమును గూర్చి సౌలు అనేకమైన చోట్ల మంచిగా వ్రాసాడు. అయితే మరి కొట్టివేయబడినది ఏమిటి? అనునది మనం పరిశీలించవలసియున్నది. నిత్యజీవంలో ప్రవేశించాలంటే ఆజ్ఞలు గైకొనవలసియున్నదని (మత్తయి 19:16-21) మెస్సీయ బోధించాడు. అపోస్తులుడైన సౌలుకూడా ఆజ్ఞలు పాటించమని (1.కొరింథీ 7:19) బోధించాడు.

పది ఆజ్ఞలు కొట్టి పారేసి రెండు ఆజ్ఞలే ఇచ్చాడని చెపుతున్న అబద్ధ బోధకులకు రోమా 13:8-10 వరకూ ఉన్న ఆజ్ఞల సంగతి, మత్తయి 5:19, 21,27,31,33,38,43 లోని ఆజ్ఞలను వివరించిన సంగతి, తెలియదా? అటులనే యాకోబు 2:10-11 సంగతి ఏమిటి? గనుక ఆలోచించండి. మీ దగ్గరకు వచ్చే అబద్ధ బోధకులను నిలదీసి ఈ క్రింది ప్రశ్నలు అడగండి.

1. కొలస్సీ 2:14-15 లోని ఋణ పత్రమంటే ఏమిటో అడగండి.
2. ఎఫెస్సీ 2:14లోని విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రం అంటే ఏమిటో అడగండి.
3. విశ్రాంతి దినమును ఆదివారమునకు మార్చినట్లు ఒక్క లేఖనం చూపించమనండి
4. ఏ రోజైనా ఆరాధన చెయ్యొచ్చు అని ఎక్కడుందో చూపించమనండి
5. విశ్రాంతి దినం అంటే యూదులది అంటున్నారు. మరి మారుమనస్సు బోధ, బాప్తిస్మపు బోధ, రొట్టె - ద్రాక్షారసం బోధ యూదులకి కాదా? దానికి వారి సమాధానమేమిటో చెప్పమనండి.
6. యిర్మీయా 31:31 ప్రకారం క్రొత్తనిబంధన ఇశ్రాయేలీయులది యూదులది అయితే క్రైస్తవులకు ఏమి సంబందమో అడగండి.
7. ధర్మశాస్త్రమే లేకపోతే పాపంలేదు. పాపం లేనప్పుడు బోధలెందుకు బోధకులెందుకు? దానికి వారి సమాధానం ఏమిటో అడగండి.
8. పాత నిబంధన ప్రకారం వారానికి ఏడు రోజులు సంవత్సరానికి పండ్రెండు నెలలు. మరి క్రొత్త నిబంధన ప్రకారం వారానికి ఎన్ని రోజులో సం॥నికి ఎన్ని నెలలో అడగండి.
9. క్రొత్త నిబంధనలో వావి వరుసలు చెప్పబడలేదు. కాని పాత నిబంధనలోని వావి వరుసలు (లేవీయ 18 అధ్యాయం) వీరు ఎందుకు అనుసరిస్తున్నారో అడగండి.
10. క్రొత్త నిబంధనలో పరిత్యజించమనిలేదు. మరి ఎందుకు పరిత్యాగపత్రం వ్రాసి భార్యలను పరిత్యజిస్తున్నారు? ఇది ఏ నిబంధన రూలు? ఇక్కడ పాత నిబంధన రూలు ఎందుకు పాటిస్తున్నారు? నిలదీసి అడగండి.
11. పురిటాలను గూర్చిన విధులు (లేవీ 12వ అధ్యాయం) క్రొత్త నిబంధనలో చెప్పబడలేదు. అయినా మరి ఎందుకు వాటిని అనుసరిస్తున్నారు?
12. పాత నిబంధన ప్రకారం రక్తం చిందించకుండా పాపక్షమాపణ కలుగలేదు. ఇదేరూలు క్రొత్త నిబంధనలో ఎందుకు పాటిస్తున్నారో అడగండి.
13. క్రొత్త నిబంధనలో హెచ్చు - తగ్గుల తూనికె రాళ్లను గూర్చి చెప్పబడలేదు. (ద్వితీ 25:13-16) ఇప్పడు కేజీ రాయికి బదులుగా అరకేజి రాయితో తూచి యిస్తే ఒప్పకుంటారా? ఈ క్రొత్త నిబంధన బోధకులు అడగండి.
14. పొరుగువాని సరిహద్దురాయి తీయవద్దని (ద్వితీ 27:17) క్రొత్తనిబంధనలో చెప్పబడలేదు. అయితే ఇప్పడు సరిహద్దులు మార్చివేయవచ్చునా?
15. దోవ చూపు స్తంభములను గూర్చి (యిర్మీయా 31:21) క్రొత్త నిబంధనలో ఎక్కడా చెప్పబడలేదు. మరి ఎందుకు రహదారుల మీద నున్న ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తున్నారు?
16. క్రొత్త నిబంధనలో భూమి క్రయ- విక్రయములను గూర్చి ఎక్కడా చెప్పియుండ లేదు అయితే పాత నిబంధనలో చెప్పబడిన క్రయ పత్రములు (యిర్మీయా 32:9-15) (డాక్యుమెంట్స్) సాక్ష్యులతో రిజిస్ట్రేషన్ ఎందుకు చేస్తున్నారు?
17. క్రొత్త నిబంధన అంటే, పాత నిబంధన నుండి కలుపబడిన 325 పైగా వచనములు తీసివేసి చదవవలసి ఉంది. అలా చదువుతారా?
18. పాత నిబంధన పవిత్రమైన ఆహారం గూర్చి చెప్పబడినది (లేవీ 11వ అధ్యాయం) క్రొత్త నిబంధన ప్రకారం ఏ ఆహారమైనా తినవచ్చని అంటున్నారు. అయితే అలా అన్నీ తింటారా? మేము "క్రొత్త నిబంధన" వంట చేస్తాము తింటారా? అడగండి.
19. పాత నిబంధన ప్రకారం బహిష్టుతో ఉన్న స్త్రీని కూడరాదు (లేవీ 15:19, ) క్రొత్త నిబంధన ప్రకారం కూడవచ్చునా? మీ బోధకులను అడగండి.
20. పాత నిబంధనలో లంచం తీసుకోవద్దని చెప్పబడినది (నిర్గమ 23:8, ద్వితీ 16:19) క్రొత్త నిబంధనలో ఎక్కడా లంచం గూర్చి వ్రాయబడలేదు. అయితే ఇప్పడు లంచం తీసుకోవచ్చునా? తీసుకోవచ్చని మీ బోధకులు బోధించగలరా? నిలదీసి అడగండి.

## ఎడిటర్ పర్సనల్ లెటర్

**ప్రియ పాఠకులకు షలోం. మెస్సీయ ప్రేమను బట్టి అనేక సం॥ల నుండి పత్రికను చాలామందికి ఉచితంగా పంపుచున్నాము. మా కష్టం, బాధ, మీకు ఎప్పడూ ఎవ్వరికీ చెప్పలేదు. కాని యిప్పడు పత్రిక ఆగిపోయే పరిస్థితి వచ్చింది. నెల నెలకు రావలసిన పత్రిక రెండు నెలలకు ఒకసారి ప్రింట్ చేయవలసి వస్తుంది. దానికి తోడు పత్రిక సైజు పెంచడం, పత్రికా పరిచర్య పడిపోకుండా వెబ్‌సైట్‌ను (www.aotle-india.org) నిర్మించడం వల్ల మాకు ఆర్థిక భారం ఎక్కువైంది. రాబడి తక్కువ ఖర్చు ఎక్కువగా ఉన్నది. ఇదే పరిస్థితి కొనసాగితే పత్రికను ఇక ముందు ముద్రించలేము. సత్యసంబంధులు పత్రికను ప్రోత్సహించవలసి ఉంది. పత్రికను ఉచితంగా అందుకొనువారు సం॥ర చందా తప్పక చెల్లించవలెను. ఈ పరిచ్య ద్వారా (A.O.T.L.E - India, Malikipuram) బాప్తిస్మము పొంది సత్యములో నడుచుచున్న సహోదరులు తప్పక మీ దశమభాగములను పంపి పత్రిక పరిచర్యకై సహకరించవలెను. లేని పక్షమున ఇదే మీకు ఆఖరి పత్రిక అవుతుంది. మీరే ఒక మంచి నిర్ణయం తీసుకొని పత్రిక కొనసాగుటకు సహకరించండి. అనేకులకు సత్యము అందేలా చూడండి. దూరముగా ఉన్న వారు మీ కానుకలను SBI ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.**

**దయతో మమ్మును అర్థం చేసుకొని సహకరించవలసినదిగా మెస్సీయ ప్రేమనుబట్టి మిమ్మును కోరుచున్నాము.**

మీ అందరికీ షలోం

**ప్రేమతో బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

ఈ పత్రిక నిమిత్తమైన చందాలు గాని కానుకలు గాని పంపించగోరు వారు డైరెక్ట్ ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపించవలసినదిగా కోరుచున్నాము.

**Isaac E. Kusuma**

**State Bank of India, Narsapur, W.G.Dt.,**
**Online A/c. No. 10664134898**
**Bank code No. 0885**

పరిహరించితివా, లేని యెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచివేయుమని బతిమాలుకొనుచున్నాననెను. అందుకు యావె – యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచి వేయుదును” నిర్గమ 32:32,33. అందువలన గ్రహించగలరు తండ్రి గ్రంథములో తనకు విధేయులు కాని వారి పేర్లు ఉండవని తాద్వారా వాళ్ళు నిత్యరాజ్య వారసులు కారని ఇందు వాక్యమందు స్పష్టముగా తెలియుచున్నది. ఈ విషయములు గ్రహింపని అనేక వక్రజానంగము తండ్రి చిత్తానికి అవరోధులై సత్య వాక్యమునకు విరోధులై వారియొక్క అజ్ఞానమును బయలు పరచుకొనుచున్నారు. గనుక తండ్రినందు, ఆశక్తిగలవారులారా! తండ్రి అన్నింటిని క్రమముగా పొందుపరచిన గ్రంథమును తప్పుపట్టరాదని, దూషించరాదని, ద్వేషించరాదని అందులో దృష్టాంతములుగా చెప్పబడినవి అన్ని అందరికి బుద్ధి కలుగుటకు మరియు బోధ కలుగుటకని గ్రహించండి 1కొరింథి 10:11+ రోమా 15:4.

### ఆదికాలములో ఉన్న అంశములు

1. **వివాహ బంధము :** ఆది 2:20–24 – అందువలననే అందుకు నేటికి వివాహ బంధమునకు బద్ధులై జీవిస్తున్నారు. అదే వ్యవస్థ నేటికి అమలు పరచబడుచున్నది.
2. **సత్క్రియ –దుష్క్రియ :** ఆది 4:5 – కయీను చేసిన దుష్క్రియ ఏమిటి, దుష్క్రియచేయ కూడదని, ఎవరు ఎప్పుడు ఎక్కడ ఎవరితోనైన చెప్పెనని వ్రాయబడినదా? అంటే వ్రాయబడలేదు కాని అక్కడ ముందే మంచి చెడు చెప్పబడినదని అర్థం అవుతుంది.
3. **కృప – శిక్ష:** నోవాహు కృప పొందిన వాడాయెను మిగిలిన జనులు అందరు శిక్షింపబడి జలప్రళయములో మునిగి చనిపోయెను ఆది 6:8. ఎందుకు మిలిగిన వారిని అంతమొందించెను ఏ మార్గమును వారు చెరిపివేసుకొనిరి? ఆ మార్గం ఏమిటి? దానిని ఎవరు బోదించినారు ఆది 6:12,13. అలాగే లోతు ఆది 19:18,19.
4. **న్యాయము – అన్యాయము :** అబీమెలెకు అబ్రాహాముకు మధ్య న్యాయము ఆది 20:16. అబ్రాహాము హాగరుకు మధ్య న్యాయము. ఆది 16:5–10. లాబానుకు యాకోబుకు మధ్య న్యాయం ఆది 31:38–43.
5. **జ్యేష్ఠత్వము :** యాకోబు – ఏశావుల మధ్య కలగూర వంటకము విషయములో తన జ్యేష్ఠత్వమును ఏశావు యాకోబునకు అమ్మివేసెను అయితే జ్యేష్ఠత్వము అనగానేమి? అది ఎందకు ఉపయోగపడును అని ఆలోచిస్తే అది ప్రధానత్వమును, అధికారమును, బల ప్రారంభమును సూచిస్తుందని అందరికి తెలుసు అయితే 430 సంవత్సరాల క్రితం ఉన్న దానినే మరలా ధర్మశాస్త్రములో వ్రాయించడం జరిగినది ఆది 25:31–34 + ద్వితీ 21:15–17.
6. **దీవెన– శాపము :** యాకోబు – ఏశావుల విషయములో దీవెనలు – శాపములను మనం చూస్తే దీవెన అంటే మంచి అని శాపం అంటే చెడు, నష్టం అని తెలియుచున్నది దీనినే ధర్మశాస్త్రములో 430 సంవత్సరాల అనంతరం వ్రాయించడం జరిగినది ఆది 27:27–40+ద్వితీ 28:1–15.
7 **మరిది ధర్మము :** ఆది 38:8 దినినే ధర్మశాస్త్రములో నూతన నిబంధనలోను వ్రాయిచడం జరిగినది ద్వితి 25:5 + మత్తయి 22:24.
8. **వైధవ్య వస్త్రములు :** విధవరాలిగా ఉన్న తామారు తన వైధవ్యమును బట్టి అందరివలే కాకుండా ప్రత్యేకముగా తన స్థితిని తెలుపు వైధవ్య వస్త్రములను ధరించినది. దీనిని ఎవరు ఆమెకు చెప్పినారు. పరమతండ్రి ఒక స్త్రీ తన భర్తతో సహజీవనం చేస్తున్న విషయాన్ని, భర్తలేని విషయాన్ని తెలియజేయుటకు వస్త్రధారణ ద్వారా ఇదే విషయమును ధర్మశాస్త్రములో వ్రాయించెను ఆది 38:14 + ద్వితీ 24:17.
9. **ప్రేమ – ద్వేషము :** ప్రేమ అంటే ద్వేషం అంటే రాహేలు – లేయా విషయంలో యాకోబు చూపిన దానిని బట్టి అర్థం అవుచున్నది ఆది 29:18,31 + ద్వితీ 21:15.
10. **వేశ్య – కన్యక :** దీనా విషయములో షెకెము చేసిన దానిని గూర్చి ఆమె యొక్క సహోదరులు చెప్పుచున్న విషయం అందుకు వారు వేశ్య యెడల జరిగించినట్లు మా సహోదరి యెడల ప్రవర్తింపవచ్చునా అనిరి ఆది 34:31. దీనినిబట్టి వేశ్య యొక్క పద్ధతులు కన్యక విషయంలో ఉన్న పద్ధతులు స్పష్టంగా తెలియుచున్నవి. దీనినే ధర్మశాస్త్రంలో వ్రాయించడం జరిగినది. ద్వితి 23:17. ఇది నూతన నిబంధనలోను కనిపించును :1తిమోతి 5:14.

ఇంకను అనేక విషయములు ధర్మము గాను, న్యాయముగాను, నీతిగాను, యదార్థముగాను ఉండుటను నేర్పునవి ఆదికాండమునందు స్పష్టముగాను, పరిశీలించుట ద్వారాను గ్రహించవచ్చును వీటిని గ్రహింపని అనేకులు ఈ ఆదికాండమును పితరుల యుగము అని దానిని వేరు పరచి దానితో మనకు ఇప్పుడు పని లేదని వాటియందు వ్రాయబడినవి అన్ని ప్రస్తుతం మనకు వ్యతిరేకం అని తండ్రి యొక్క ఆలోచనలకును, చిత్తానికి, వాక్యానికి విరోధులై అక్రమముగాను, వక్రమముగాను, అనేకలుకు బోధించి తండ్రికి దూరస్తులుగా చేయుచున్నారు. పూర్వికులు నేరుగా తండ్రి యొద్దనుండి నేర్చుకొని వాటిని అనుసరించి నడిచి తరువాత తరముల వారికి నేర్పించి నడిపించే వారు కాని ఇప్పటి వారు వ్రాయబడిన వాక్యమును అపార్థము చేయుచు వారి యొక్క స్వకీయ నాశనమునకు పోవుచున్నారు. (2పేతురు 3:16) నేటి వీర భక్తిపరులు పితరులను వారి మార్గములను విసర్జించి తండ్రి ఉగ్రతకు గురి కాబోతున్నారు. ఆయన తన వాక్యము యాకోబునకు తెలియజేసెను.

తన కట్టడలను తన న్యాయవిధులను యిశ్రాయేలునకు తెలియజేసెను కీర్తన 147:19.

గనుకు ప్రియ విశ్వాసులైన భక్తులారా తండ్రి చిత్తమును ఎరిగి ఆయన లేఖనములను ధ్యానించండి. ఆయన ఇచ్చిన లేఖన గ్రంథములో ఏది నిషేదింపతగినది కాదని. ఆశీర్వదమునకును, మేలునకును, సమస్తమునకును యోగ్యమైనదని గుర్తెరిగి తండ్రియందు భయము కలిగి, నిత్యము భయము కలిగి లేఖనములను చదువుటలోను, ధ్యానించుటలోను, బోధించుటలోను పూర్ణ జాగ్రత్త గలవారై లేఖనములను ఎలోహీం శక్తిని ఎరిగి గ్రహింపు గలిగి తండ్రియొక్క సత్యమైన మార్గములో ఉన్నది ఉన్నట్లుగా బోధించి నిర్దోషులై సాగిపోవుడి. తండ్రి తన యొక్క చిత్తమును గ్రహించులాగును నడిపించును గాక!

# ఇశ్రాయేలూ, నీ భాగ్యమెంత గొప్పది

**బ్రదర్. పి. రాజు**

ఇశ్రాయేలూ, నీ భాగ్యమెంత గొప్పది. యావె రక్షించిన నిన్ను పోలియున్న వాడెవడు (ద్వితీ 33:29). అబ్రహాం హారాను దేశంలో నివసించుచున్నప్పుడు సర్వశక్తిమంతుడైన ‘యావె’ అతనికి ప్రత్యక్షమై కనాను దేశమునకు వెళ్ళమని సెలవిచ్చాడు. (ఆది 12:1–5). ఆ తర్వాత ఎలోహీం అబ్రహాంతో అతని సంతానం ఆకాశ నక్షత్రాలవలె, ఇసుక రేణువుల వలె విస్తరించునని, అతని సంతతి వారికి కనాను దేశమును నిత్య స్వాస్థ్యముగా ఇస్తానని వాగ్దానం చేసాడు. (ఆది 15:5 మరియు 17:8). అబ్రహాం సంతతివారు పరదేశమందు దాసులుగా ఉంటారని, అబ్రహాం నాల్గవ తరము వారిని మరల వాగ్ధాన దేశమైన కనానులో ప్రవేశపెడ్తానని అబ్రహాంతో యావె చెప్పాడు. (ఆది 15:13–16). ఈ లేఖనం ప్రకారం యోసేపు ద్వారా ఐగుప్తు దేశంలో ప్రవేశించిన ఇశ్రాయేలీయులు ఐగుప్తు ప్రజలు పెట్టిన శ్రమలు అనుభవించి మోషే నాయకత్వంలో ఐగుప్తు నుండి బయటకు వచ్చారు. ఇశ్రాయేలీయులను అబ్రహాంనకు చేసిన వాగ్దానం ప్రకారం ఐగుప్తు నుండి బయటకు రప్పించుటకు ఆయన మహాత్కార్యాలను, అద్భుతాలను చేసాడు. వారి శత్రువులను ఎఱ్ఱ సముద్రములో ముంచివేసాడు. మార్గమధ్యములో వారికి పగలు ఎండ దెబ్బ తగలకుండా మేఘ స్తంభంగాను, రాత్రి వెలుగిచ్చుటకై అగ్ని స్తంభముగాను వారి మధ్య ఉండి వారిని నడిపించాడు. దారిలో ఎదురైన శత్రుదేశాల రాజులను, ప్రజలను, వారి పట్టణములను నాశనం చేసెను. సీనాయి పర్వతం మీద మోషేకు ధర్మశాస్త్రంను ఇచ్చెను. ఇశ్రాయేలీయులు ఆ ధర్మశాస్త్రమును అనుసరించి నడుచుదురేని వారు ‘యావె’కు స్వకీయ సంపాద్యముగా ఉంటారని వారికి వాగ్ధానం చేసెను. తుదకు యెహూషువ నాయకత్వంలో వారిని కనాను దేశంలో ప్రవేశపెట్టెను. వారిని కాపాడి, నడిపించుటకై న్యాయాధిపతులను నియమించెను. వారి కోరిక మేరకు సౌలును రాజుగా నియమించెను. అతని తర్వాత గొప్ప భక్తిపరుడును, అత్యంత పరక్రమశాలియైన దావీదును ఆయన రాజుగా నియమించెను. దావీదు నాయకత్వంలో వారి శత్రువులపై ఇశ్రాయేలీయులకు విజయం కలుగజేసి రాజ్యాన్ని స్థిరపరచెను. అతని తదనంతరం మహాజ్ఞాని అయిన సొలోమోనును ఆయన రాజుగా నియమించెను. సొలోమోను కాలంలో వారి ఎలోహీం అయిన యావెకు అత్యంత సుందరమైన ఆలయం నిర్మింపబడెను. సొలోమోను కాలంలో ఇశ్రాయేలు శాంతి, సౌభాగ్యాలతో తుల తూగింది. ఇశ్రాయేలీయుల చరిత్రలో అది స్వర్ణయుగం. రాజైన సొలోమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును త్రిప్పివేయగా సొలోమోను అన్యదేవతలను అనుసరించి నడిచెను. దానితో ‘యావె’ కోపగించి ఇశ్రాయేలీయులను రెండుగా విడగొట్టెను. (1రాజులు 11వ అధ్యాయం) అయినను వారు వారి ఎలోహీంను వదలిపెట్టి ఇతర దేవతలను అనుసరించుటవలన వారిని బబులోను రాజైన నెబుకద్నెజర్ చేతికి అప్పగించెను. మాదీయులు, పారశీకులు వారిని పాలించారు. నేను పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకుల చేత వారి యొద్దకు పంపిన నా మాటలను ఆలకింపకపోయిరి. గనుక నేను ఖడ్గము చేతను క్షామము చేతను తెగులు చేతను వారిని హింసించుచు భూ రాజ్యములన్నిటిలో వారిని ఇటు అటు చెదరగొట్టుదును; నేను వారిని తోలివేయు జనులందరిలో శాపాస్పదముగాను నిందాస్పదముగాను ఉండునట్లు వారిని అప్పగించుచున్నానని ‘యావె’ సెలవిచ్చుచున్నాడు. (యిర్మియా 29:19). అని యిర్మియా ద్వారా సెలవిచ్చినట్లు ఇశ్రాయేలీయులు ప్రపంచమంతా చెదరిపోయిరి. అంతేగాక వారి మందిరమును కూడా వారి శత్రువులు ధ్వంసం చేసారు. ఆయన పేరుపెట్టబడిన యెరూషలేము రాళ్ళకుప్పయింది. (1రాజులు 9:8,9 మరియు యిర్మియా 26:18). ఆయా దేశాలలో ఇశ్రాయేలీయులు ఎన్నో బాధలు పడ్డారు. వారిపై ఎన్నో అత్యాచారాలు జరిగాయి. వీటన్నింటిలోకెల్లా ముఖ్యమైనది నాజీలు సాగించిన దారుణ మరణకాండ. రెండవ ప్రపంచ యుద్ధం యూదుల చరిత్రలోనే నిర్ణయాత్మకమైన సంఘటన. గతంలో ఈజిప్టు ఫారోలు, హామాన్, శ్మిఎల్నిక్కి వంటి వారు యూదులను సమూలంగా నాశనం చేయాలని ప్రయత్నించారు. నీరో, అట్టిల్లా, చెంగీజ్‌ఖాన్ వంటి వారు క్రౌర్యానికి మారు పేర్లు. కానీ వారందరినీ మించిన అమానుష ప్రవర్తన జర్మనీ నియంత హిట్లర్‌ది నాజీలు యూదులపై జరిపిన అత్యాచారాలు మానవజాతి సమస్తం భయంతో వణికేటటువంటివి. సిగ్గుతో చితికి పోయేటటువంటివి. ఆగ్రహంతో ఊగిపోయేటుటవంటివి. జాలితో కరిగిపోయేటటువంటివి. (8/2/2001 ఆంధ్రభూమి సచిత్రవారపత్రిక) నాజీల మారణకాండతో మేల్కొన్న యూదులు తమ దృష్టిని తమ స్వదేశంపై సారించారు. ప్రపంచ దేశాలన్నింటి నుండి ఇశ్రాయేలీయులు తమ సొంత భూమికి బయలుదేరారు. మేఘము వలెను ఎగయు గువ్వల వలెను గూళ్ళకు ఎగసి వచ్చువీరెవరు? (యెషయా 60:8) వీరే ఇశ్రాయేలీయులు. వీరిని ప్రవక్త ప్రవచించిన విధంగా పక్షిరాజు రెక్కలు (విమనాలు) మీద తమ స్వదేశానికి యావె తీసుకొని వచ్చాడు. అట్టి వార్త యెవరు విని యుండిరి? అట్టి సంగతులు ఎవరు చూచిరి? ఒక జనమును కనుటకు ఒక నాటి ప్రసవ వేదన చాలునా? ఒక్క నిమిషయములో ఒక జనము జన్మించునా? సీయోనుకు ప్రసవ వేదన కలుగగానే ఆమె బిడ్డలను కనెను. (యెషయా 66:8). ఒక్క రోజులోనే యావె ఇదంతా జరిగించాడు. సీయోనును మరల కరుణించాడు. మరల తన వద్దకు వచ్చుచున్న తన బిడ్డలను చూచి సీయోను సంతోషించింది. అది ఆమెకు (సీయోనుకు) ఆనందకర సమయం. నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము. యావె మహిమ నీమీద ఉదయించెను. కనులెత్తి చుట్టుచూడుము. వీరందరు కూడుకొని నీయొద్దకు వచ్చుచున్నారు నీ కుమారులు దూరము నుండి వచ్చుచున్నారు. నీ కుమార్తెలు చంక నెత్తబడి వచ్చుచున్నారు. (యెషయా 60:1 మరియు 4). ఈవిధంగా మే 14, 1948న “ఇశ్రాయేల్” అను స్వతంత్రదేశం ఏర్పడింది. ఆరోజునుండే వారు తమ శత్రువులతో యుద్ధం చేయవలసి వచ్చింది.” చిన్న ఇశ్రాయేల్‌పై అరబ్‌లు అనేకసార్లు యుద్ధాలు చేశారు. 1948, 1956, 1967, 1973లలో జరిగిన యుద్ధాలలో ఇశ్రాయేల్ వారిని ఓడించి తరిమేసింది. (ఆంధ్రభూమి 2002 సెప్టెంబర్ 7). పక్షులు ఎగురుచు తమ పిల్లలను కాపాడునట్లు సైన్యములకు అధిపతియగు యావె యెరుషలేమును కాపాడును. దాని కాపాడుచు విడిపించుచుండును. దానికి హాని చేయక తప్పించుచుండును. మరాలా వారు దేశముగా ఏర్పడినది మొదలుకొని ఇప్పటి వరకు శత్రువులు ఎన్ని ప్రయాత్నాలు చేస్తూ ఉన్న వారిని జయింపలేకపోయారు. వారిని మరలా అక్కడ నుండి కదపలేకపోయారు. దానికి కారణం వారి ఎలోహింయైన ‘యావె’ యిర్మియా ద్వారా చేసిన వాగ్ధానం. పగటి వెలుగుకై సూర్యుని, రాత్రి వెలుగుకై చంద్ర నక్షత్రములను నియమించువాడును, దానితరంగములు ...... ఇశ్రాయేలు సంతతివారు నా సన్నిధిని ఎన్నడును జనముగా ఉండకుండ పోవును; ఇదే యావె వాక్కు.(యిర్మియా 31:35,36), (యెషయా 31:5). యెహేజ్కేలు 37:22 ప్రకారం నేడు వారు రెండు రాజ్యాలుగా ఉండక ఒకేదేశంగా వారు ఏర్పడ్డారు. వారికి ఇప్పుడు ఒకేరాజు (ప్రధానమంత్రి). వారు మరలా ఎలోహిం నందు భయభక్తులు చూపుతున్నారు. సమాజ మందిరాలు (సినగోగ్) నిర్మించుకొన్నారు. తోరా (ధర్మశాస్త్రం) బహుశ్రద్ధగా పఠించుచున్నారు. విశ్రాంతి, నెలపొడుపు దినములు, పండుగలు ఆచరించుచున్నారు. (లేవీ 23వ అధ్యాయంలో ఇవ్వబడినవి). సర్వశక్తిమంతుడైన యావె వారికిచ్చిన ఆజ్ఞలను, కట్టడలను పాటించుట వల్ల వారు నేడు తలగా ఉన్నారు. (ద్వితీ 28:14) ఆకాలమున మీరు చూచుచుండగా నేను మిమ్మును చెరలో నుండి రప్పించి, మిమ్మును నడిపింతును; నిజముగా భూమి మీద జనులందరి దృష్టికి నేను మీకు ఖ్యాతిని, మంచి పేరును తెప్పింతును; ఇదే యావె వాక్కు (జెఫన్యా 3:20) ఈ లేఖనం నెరవేరడం మనము కళ్ళారా చూస్తున్నాము. ఒక ప్రక్క నిరంతరము తమ శత్రువులతో యుద్ధం చేస్తూ తమ కంటే ముందు స్వాతంత్ర్యం దేశాల కంటే అత్యధికంగా అభివృద్ధి సాదించిన దేశం ఇశ్రాయేల్. నైతిక విలువలు పాటించడంలో ఇశ్రాయేల్‌ముందుంది. వ్యభిచారం, దొంగతనం హత్యలు వంటి నేరాలు బహు అరుదుగా జరుగుతాయి. లంచగొండి తనమును వారు సహించరు. తమ పొరుగువానిని ప్రేమించే విషయంలో వారు ముందుంటారు. ఎందుకంటే ఇప్పుడు యావె యందు భయభక్తులు చూపుతున్నారు. ధర్మ శాస్త్రాన్ని చదువుతున్నారు, ఆ ప్రకారంగా చేయుచున్నారు. కాబట్టి ఇశ్రాయేలీయులు నేడు అన్నిరంగాలలో అభివృద్ధి సాధించారు. వారికున్న అతి తక్కువ నీటివనరులను సద్వినియోగం చేసుకుంటూ బిందు సేద్యం, తుంపర్ల సేద్యం మొదలగు పద్ధతుల ద్వారా వ్యవసాయరంగంలో వారు సాధించిన అభివృద్ధి ప్రపంచ దేశాలలో ఇశ్రాయేలీయులకు మంచి పేరు తెచ్చి పెట్టింది. అదే విధంగా రక్షణ రంగంలో ఇశ్రాయేలీయులు ముందంజలో ఉన్నారు. “గగన తలగస్తీ కోసం ఉపయోగించే ఇశ్రాయేల్ రూపొందించిన ఫాల్కన్లు ప్రపంచంలోనే అత్యుత్తమ రాడార్లు. గగన తలంలో అతి తక్కువ ఎత్తులో వెళ్తున్న వస్తువులు సైతం ఈ రాడార్ కొన్ని వందల కిలోమీటర్లు దూరం నుంచే పసిగట్ట గల్గుతుంది. పగలైనా, రాత్రయినా ఎలాంటి వాతావరణం పరిస్థితిల్లో నైనా అది చక్కగా పని చేస్తుంది. కొన్ని సెకన్లలోనే ఖచ్చిమైన సమాచరం అందించి, అపాయాలను గురించి హెచ్చరిస్తుంది”. (ఈనాడు,మార్చి 4,2003) నిస్వార్థంగా దేశాన్ని సేవచేసే వారిపాలకులు ప్రపంచంలోని మిగతా దేశాల రాజకీయ నాయకులకు మార్గదర్శకులు. తమ ప్రజల రక్షణకోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులతో పోరాడే ఎరియల్ షరాన్ వంటి యోధులు వారిని పరిపాలిస్తున్నారు. ఇక భూభాగం విషయానికి వస్తే ఇశ్రాయేల్ సారవంతమైన ప్రదేశం. అదినీటి వాగులును, లోయలలో నుండియు వారు ఊటలను, అగాధ జలములును గల దేశం. అదిగోధుమలు, యవలు, ద్రాక్షచెట్లు, అంజూరపు చెట్లు, దానిమ్మ పండ్లను గల దేశము, ఒలీవ నూనెయు, తేనెయు గల దేశము; నీవు కరువు అనుకొనకుండ నీవు ఆహారము తిను దేశము; అందులో నీకు ఏలోపం ఉండదు. అది యినుపరాళ్ళ గల దేశం; దానికొండలలో నీవు రాగిత్రవ్వి తీయవచ్చును. ద్వితీ 8:7–10). అంతేగాకుండా ఇశ్రాయేలీయులలో ఆషేరు గోత్రికులకు ఇవ్వబడిన ప్రదేశంలో అపారమైన చమురు (సంపద) నిక్షేపాలు ఉన్నాయి. ఆషేరు తన సహోదరుల కంటే ఎక్కువగా ఆశీర్వదింపబడును. అతడు తన సహోదరుల కంటె కటాక్షమునొందును. తన పాదములను తైలములో ముంచుకొనును (ద్వితీ 33:24) ఈ విధముగా సర్వశక్తిమంతుడైన యావె ఇశ్రాయేల్‌ను బహుగా ఆశీర్వదించున్నాడు. వారు ప్రపంచదేశాలన్నింటికి శిరస్సుగా ఉన్నారు. యావె ఇలాగు సెలవిచ్చుచున్నాడు యాకోబును బట్టి సంతోషంగా పాడుడి. రాజ్యములకు శిరస్సును జనమును బట్టి ఉత్సాహధ్వని చేయుడి (యిర్మియా 31:7) ఈ లోకం ఉన్న ప్రజలందరిలోనూ ఇశ్రాయేల్‌కున్న ఆధిక్యత మరెవరికీ లేదు. ఈ లేఖనమును చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. వీరు ఇశ్రాయేలీయులు దత్త పుత్రత్వమును మహిమయు, నిబంధనలను ధర్మశాస్త్ర ప్రధానమును అర్చనా ,ఆనాదేలపే వాగాకధపమేలే వీరివి. పితరులు వీరివారు శరీరమును బట్టి మెస్సియ వీరిలో పుట్టెను (రోమా 9:4,5) అబ్రహాం, ఇస్సాకు, యాకోబులకు వాగ్ధానం చేసిన దేశం. గిద్యోను, సమ్సోను, యెఫ్తా వంటి న్యాయాధిపతులు నివసించిన దేశం దావీదు, సొలోమోను, యెహు, యోషియా వంటి గొప్పరాజులు పరిపాలించిన దేశం సమూయేలు, ఏలీయా ఎలీషా, దానియేల్ వంటి ప్రవక్తలు పుట్టిన దేశం ఇశ్రాయేల్. మన రక్షకుడైన యషువ మెస్సియ పుట్టిన దేశం, ఆయన నడయాడిన దేశం. ఆయన మరణించి, తిరిగి లేచిన ప్రదేశం. సైన్యములకు అధిపతియైన యావే ఎన్నో మహాత్కార్యాలు సూచకక్రియలు జరిగించిన దేశం. ప్రపంచానికి సువార్త బయలు వెళ్ళింది. యెరుషలేము నుండే. ఇన్ని గొప్ప ఆధిక్యతలు ఉన్న దేశము ఇశ్రాయేలు. ఆయా ప్రవక్తల ద్వారా సెలవిచ్చిన ప్రకారం నేడు ఇశ్రాయేల్ సాధిస్తున్న అభివృద్ధిని ఇశ్రాయేలీయులతో సహపౌరులమైన మనకు (ఎఫెసీ 3:6) కళ్ళారా చాసే భాగ్యం దక్కింది. కాబట్టి మనందరం ఆనందముతో మోషే మాటలను జ్ఞాపకం చేసుకొందాం. ఇశ్రాయేలూ, నీభాగ్యమెంత గొప్పది. యావె రక్షించిన నిన్ను పోలియున్న వాడెవడు? ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు.(కీర్తన 121:4) యెరూషలేము యొక్క క్షేమం కోసం ప్రార్థన చేయండి యెరూషలేమా నిన్ను ప్రేమించువారు వర్ధిల్లుదురు. (కీర్తన 122:6) ఇశ్రాయేలీయుల ఎలోహిం అయిన యావెకు యుగ యుగములు స్తుతి, ఘనత, మహిమాప్రభావములు కలుగును గాక!